**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: email@cpimap.com

**శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారు** **తేది: 12.12.2011**

**గౌరవ ముఖ్యమంత్రి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

**విషయం** : ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో మెడికల్ ఆఫీసర్స్ (యునానీ) ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీ, బిలకు కేటాయించుట గురించి-

**ఆర్యా,**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో మెడికల్ ఆఫీసర్స్ (యునానీ) పోస్టులను భర్తీ చేయుటకు సంబంధిత శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రతిపాదించిన 77 పోస్టులను జనరల్ కేటగిరీతో భర్తీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బలహీనవర్గాలకు కేటాయించాల్సిన పోస్టులను ఖచ్చితంగా వారికే ఇవ్వాలి. కానీ అందుకు విరుద్ధంగా ఇతరులతో భర్తీ చేయాలని ప్రయత్నించడం అన్యాయం.

గతంలో కూడా పోస్టుల భర్తీ సందర్భంలో పై సామాజికవర్గాలకు ఇవ్వకుండా ఇతరులతో భర్తీ చేశారు. ఉదాహరణకు 2000వ సంవత్సరంలో 25 ఎస్‌సి, ఎస్‌టి పోస్టులను ఓసి అభ్యర్థులకు కేటాయించారు. 2006లో కాంట్రాక్టు పద్ధతిలో 50 పోస్టులను ఇతరులతో నింపారు. ఈ పోస్టులను ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలని ఆయా సందర్భాల్లో జిఓలు వున్నప్పటికీ అమలు చేయలేదు.

ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు బియుఎంఎస్ డిగ్రీ పూర్తి చేసిన వారు15 మంది వున్నారు. మరో 80 మంది త్వరలో డిగ్రీ పూర్తి చేసుకుంటారు. అర్హత గలిగిన అభ్యర్థులు వున్నందున ఆ పోస్టులను ఎస్సీ, ఎస్టీ, బిసిలచే భర్తీ చేసే విధంగా సంబంధిత శాఖలకు తక్షణం ఆదేశాలను ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(బి.వి.రాఘవులు)**

రాష్ట్ర కార్యదర్శి

**దీని ప్రతులు :**

**1. ప్రిన్సిపల్ సెక్రటరీ, మెడికల్ అండ్ హెల్త్.**

**2. కమిషనర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్.**